నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# భద్రాద్రి కొత్తగూడెం

గురువారం 16 నవంబర్ 2023 | THURSDAY, NOVEMBER 16, 2023 | BHADRADRI KOTHAGUDEM | పేజీలు PAGES : 12

శాసనసభ ఎన్నికలకు సంబంధించి మరో కీలక ఘట్టం ముగిసింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బరిలో నిలిచిన అభ్యర్థుల లెక్క బుధవారం తేలింది. ఈ నెల 3వ తేదీ నుంచి అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కాగా.. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీతోపాటు వివిధ పార్టీల నుంచి పోటీ చేసే అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు సమర్పించారు. పత్రాల్లో వివరాలు సరిగా లేకపోవడం తదితర కారణాలతో ఈ నెల 13న ఎన్నికల అధికారులు స్క్రూట్నీలో కొన్ని నామినేషన్లను తిరస్కరించారు. ఉపసంహరణ గడువు బుధవారం ఉండడంతో 39 మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ఖమ్మం జిల్లాలో 134 మంది, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 95 మంది అభ్యర్థులు బరిలో నిలిచినట్లు ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. పాలేరు, ఇల్లెందు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులను ఆ పార్టీ నేతలు బుజ్జగించినా ససేమిరా అంటూ ఎన్నికల బరిలో నిలిచారు. కాగా.. ఉమ్మడి జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ సభలు సక్సెస్ కావడంతో జోష్ మీదున్న బీఆర్ఎస్ శ్రేణులు రెట్టించిన ఉత్సాహంతో ప్రచారం చేస్తున్నాయి. బీఆర్ఎస్ అభ్యర్థులు ఇప్పటికే ప్రచారంలో దూసుకుపోతున్నారు.

– ఖమ్మం, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

- పది నియోజకవర్గాల్లో 229 మంది అభ్యర్థులు
- నామినేషన్లు ఉపసంహరించుకున్న 39 మంది
- ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్‌కు తప్పని రెబల్స్ బెడద
- ఇప్పటికే ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ అభ్యర్థులు
- సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభల సక్సెస్‌తో శ్రేణుల్లో మరింత జోష్

వివరాలు 02లో..

# బరాబరి





కూరగాయల మార్కెట్‌లో ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి అజయ్

## వేరే పార్టీల అవసరం లేదు..

ప్రభుత్వం చేసిన అభివృద్ధి మీ ఇంటి ముందు కనిపిస్తూనే ఉంది

బీఆర్ఎస్‌ను గెలిపించండి.. మరింత అభివృద్ధికి చోటివ్వండి

మార్కెట్‌ను తరలించేందుకు ప్రయత్నించిందే 'తుమ్మల'

కానీ ఎన్నికల సమయంలో అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు..

బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొత్త కట్టడాలు వస్తాయి.. ఉన్నవి వెళ్లవు

హోల్ సేల్ కూరగాయల మార్కెట్ ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్

12



ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు

## కేసీఆర్ మళ్లీ సీఎం కావడం ఖాయం

- కాంగ్రెస్ మోసపూరిత గ్యారెంటీ హామీలను ప్రజలు నమ్మరు
- మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం గెలిస్తేనే మరిన్ని సంక్షేమ పథకాలు
- పినపాక మండల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు

వివరాలు 12లో..

## వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..



సుజాతనగర్ మండలంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే వనమా, బీఆర్ఎస్ నాయకులు కోనేరు చిన్ని, ఎడవల్లి కృష్ణ

12

- వస్తూ పోతూ ఉండే టూరిస్టుల వల్ల అభివృద్ధి జరగదు
- కాంగ్రెస్ గ్యారెంటీ స్కీములన్నీ ఆ పార్టీ నేతల జేబుల్లోకే..
- సుజాతనగర్ ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి వనమా
- బీఆర్ఎస్‌ను గెలిపించాలి: కోనేరు చిన్ని, ఎడవల్లి కృష్ణ

## బీఆర్ఎస్ గెలిస్తేనే ఏజెన్సీ అభివృద్ధి

- రైతు సంక్షేమానికి చేయూతనిచ్చింది సీఎం కేసీఆర్ మాత్రమే..
- వెంకటాపురం ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు

వివరాలు 12లో..



ఇంటింటి ప్రచారంలో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు

## అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటేయండి



ఇల్లెందు పట్టణంలో ఇంటింటి ప్రచారంలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్

నియోజకవర్గంలో రూ.వందల కోట్లతో అభివృద్ధి

ఇల్లెందులో గెలిచి ముఖ్యమంత్రికి కానుకగా ఇద్దాం..

ఎన్నికల ప్రచారంలో ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియానాయక్

వివరాలు 12లో..